మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 9.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 + 4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 125 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


షష్ఠి

బుధవారం, సూర్యోదయం: 6-08, సూర్యాస్తమయం: 5-58. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి పగలు 12-15 వరకు, తదుపరి సప్తమి. నక్షత్రం: మూల తెల్లవారుజామున 5-15 వరకు. వర్జ్యం: రాత్రి 3-35 నుంచి తెల్లవారుజామున 5-15 వరకు. రాహుకాలం: పగలు 12-03 నుంచి పగలు 1-31 వరకు. దుర్ముహూర్తం: రాత్రి 11-39 నుంచి రాత్రి 12-26 వరకు. అమృతకాలం: రాత్రి 10-33 నుంచి రాత్రి 12-13 వరకు. సరస్వతి ఆవాహనం.

## మెషీన్ లెర్నింగ్ ఆవిష్కరణలకు నోబెల్





భౌతిక శాస్త్రంలో ఇద్దరికి పురస్కారం

జాన్ హోప్‌ఫీల్డ్, హింటన్‌కు అవార్డు

› 11

## 2 లక్షల్లోపే రుణం అయినా మాఫీ కాలె



ఇట్లయితే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రైతులు ఓటెయ్యరు

తుమ్మల ముందే తెగేసిచెప్పిన కాంగ్రెస్ కార్యకర్త › 2

# హర్యానాలో కాంగ్రెస్‌కు షాక్

3 రాష్ర్టాల్లో ప్రజలను వంచించిన ఫలితం

కాంగ్రెస్‌ను ఈడ్చికొట్టిన హర్యానా ఓటర్

ఏడు గ్యారెంటీలతో ఏమార్చాలనుకొన్న హస్తానికి దిమ్మదిరిగిపోయేలా జవాబు

కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ఎఫెక్ట్‌తో అప్రమత్తమై.. ఎవరూ ఊహించని తీర్పు

### జమ్ముకశ్మీర్‌లో ఇండియా కూటమి జయకేతనం

6 సీట్లకే కాంగ్రెస్ పరిమితం



జమ్ముకశ్మీర్‌లో నాలుగు గ్యారెంటీలు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు. హిమాచల్‌లో 10 గ్యారెంటీలు.. హర్యానాలో ఏడు గ్యారెంటీలు అంటూ ఓట్ల కోసం అర్రాసు పాట పాడిన కాంగ్రెస్‌కు ఓటర్లు కర్రు కాల్చి వాత పెట్టారు. హిమాచల్, కర్ణాటక, తెలంగాణలలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల పేరుతో ఓట్లు వేయించుకొని గద్దె నెక్కిన తర్వాత బోడి మల్లన్న అంటున్న సంగతిని హర్యానా ప్రజలు గుర్తించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తిరగరాస్తూ , ఆశలను ఆవిరిచేస్తూ కాంగ్రెస్‌ను ప్రతిపక్ష పాత్రకు పరిమితం చేశారు. తెలంగాణను మాడల్‌గా చూపించి హర్యానాలో గెలవాలనుకున్న కాంగ్రెస్ పెద్దల ఆశలను ఓటర్లు చిదిమివేశారు. కర్ణాటక, తెలంగాణలలో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని, ఇది ఇతర రాష్ర్టాల్లో కాంగ్రెస్ విజయావకాశాల మీద ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉందన్న అధిష్ఠానం భయం అఖరికి అక్షరాలా నిజమైంది. రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మరీ కాంగ్రెస్ తెలంగాణలో మోసం చేసిందనే వాస్తవం, అక్కడి జాట్ రైతుల మనసులో ఎంత వ్యతిరేకత ఉన్నా బీజేపీవైపు మొగ్గేలా చేసింది. › 11

# ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్

2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ ఉప కులాల వర్గీకరణ

విద్య, ఉద్యోగ నియామకాల్లో ఉప కులాల వాటా తేల్చాలి

ఏజీ సూచనలు పరిగణనలోకి తీసుకోవాలి

యుద్ధప్రాతిపదికన బీసీ కులగణన చేపట్టాలి

సర్కార్‌కు మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు

పంజాబ్, తమిళనాడులో అధికారుల స్టడీ



హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): ఎస్సీ వర్గీకరణపై స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటుచేయాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేసింది. అమలులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని, యుద్ధప్రాతిపదికన బీసీ కులగణన చేపట్టి ఓటర్ల లెక్క తేల్చాలని › 6వ పేజీలో

## పీఆర్టీయూలో పదవుల కొట్లాట!

రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు పోటాపోటీ

ఒకరి నామినేషన్ తిరస్కరణతో గొడవ, తోపులాట

నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి › 8

## మరో రైతు ఆత్మహత్య

› 2

ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారం

కామారెడ్డి జిల్లా ఆత్మకూరులో విషాదం


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹72 | Ex Farm Live Bird kg 114 | Dressed with Skin kg 197 |
| | Retail Live Bird kg 136 | Skin Less kg 224 |

Conditions Apply

Issued in the interest of consumers


# ‘మెయిన్’ లింక్ అక్కడే

## అమరావతి గ్రాఫిక్స్.. మూసీలో ఫిక్స్

### మెయిన్‌హార్ట్ వల్లే లక్షన్నర కోట్లతో మూసీ!

తొలుత 50 వేల కోట్లుగా ప్రకటించిన సీఎం రేవంత్

ఫిబ్రవరి 6న సెక్రటేరియట్‌లో కన్సల్టెన్సీ బృందం భేటీ

3 నెలల తర్వాత లక్షన్నర కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు

అప్పటినుంచే సీఎం నోటి వెంట లక్షన్నర కోట్ల వ్యాఖ్యలు

సింగపూర్ కన్సార్షియంకు తొలుత అమరావతి బాధ్యతలు

మూసీ సుందరీకరణపైనా అదే మాయాజాలం



ఫిబ్రవరి 1న సీఎం రేవంత్‌తో ఎన్డీబీ డైరెక్టర్ జనరల్ పాండ్యన్ సమావేశం



జూలై 26న ఏపీ సీఎం చంద్రబాబుతో ఎన్డీబీ డైరెక్టర్ జనరల్ పాండ్యన్ భేటీ

50 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తాం. కాలుష్య రహిత మూసీగా తీర్చిదిద్దుతాం

-పార్లమెంటు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఏప్రిల్ 21న భువనగిరిలో రేవంత్‌రెడ్డి

మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంచనా వ్యయం 71 వేల కోట్లు

- జూన్ 14న మంత్రి జూపల్లి కృష్ణారావు

ఐదేండ్లలో లక్షన్నర కోట్లు ఖర్చు చేసి మూసీ నదికి ఊపిరిపోస్తాం

-గోపనపల్లి పై ఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా జూలై 4న రేవంత్‌రెడ్డి



మూసీ మజిలీ కథలు -2

రెండున్నర నెలల్లోనే మూసీ సుందరీకరణ ప్రాజెక్టు వ్యయం ఏకంగా రూ. లక్ష కోట్లు అదనంగా ఎందుకు పెరిగింది? సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు లేదు.. అంచనాలు అంతకన్నా లేవు.. కానీ, అంచనాలను సీఎం ఎలా పెంచి ప్రకటించారు? ఈ మధ్యలో ఏం జరిగింది? అంచనా లు పెంచింది ఎవరు? వీటన్నింటికీ అన్ని వేళ్లు ‘మెయిన్‌హార్ట్’ వైపే చూపిస్తున్నాయి. అవును.. పొరుగున ఉన్న ఏపీలో అమరావతి గ్రాఫిక్స్ మాయాప్రపంచానికి సూత్రధారి అయిన ఈశ్వరన్‌కు చెందిన ఈ కంపెనీ రంగ ప్రవేశంతోనే మూసీ సుందరీకరణ అంచనా వ్యయం అమాంతంగా పెరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమరావతి రాజధాని అభివృద్ధి పేరిట ఈశ్వరన్ కంపెనీ కన్సార్షియం స్టార్టప్ రాజధాని పేరుతో ఏకంగా రూ.66 వేల కోట్ల అవినీతికి స్కెచ్ వేసిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అదే ఈశ్వరన్‌కు చెందిన మెయిన్‌హార్ట్ మూసీ సుందరీకరణలో ప్రవేశిస్తున్న దరిమిలా మున్ముందు అమరావతి గ్రాఫిక్స్ తరహాలోనే కాకుండా సుందరీకరణ ఏ మలుపులు తిరగనున్నాయనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. › 2

# హై రిస్క్‌లో భారీ వెంచర్లు

డిప్యూటీ సీఎం ప్రజెంటేషన్‌లో 11 బడా నిర్మాణాలు

వాటన్నింటి విలువ దాదాపు 15 వేల కోట్లపై మాటే! › 11

అవన్నీ అక్రమమేనంటూ ప్రకటించిన భట్టి విక్రమార్క

వాటన్నింటినీ కూల్చేస్తారా? లేదా క్రమబద్ధీకరిస్తారా?

కోట్లు గుమ్మరించిన కొనుగోలుదారుల్లో టెన్షన్ టెన్షన్

హైదరాబాద్‌లో తగ్గిన ఇండ్ల అమ్మకాలు › 7

# భట్టి పీపీటీ మతలబేమిటి!

› 11

ఫారిన్ నుంచి రాగానే హైడ్రాపై మీడియా భేటీ

చెరువుల ఆక్రమణలు అంటూ పవర్ పాయింట్

ముఖ్యమంత్రి మాటలకు భిన్నంగా వ్యాఖ్యలు

హైడ్రా, మూసీ.. ఏదీ ఆయన పరిధిలో లేదు

మున్సిపల్ శాఖా లేదు, ఇరిగేషన్ మంత్రీ కాదు

అయినా ఎందుకు మీడియా భేటీ పెట్టినట్టు?

గంటన్నర సేపు ఎందుకు ముచ్చటించినట్టు?

డిప్యూటీ భట్టి వైఖరిపై కాంగ్రెస్‌లో గుసగుసలు





మంగళవారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన నాగార్జున- అమల, కుమారుడు నాగచైతన్య

# నిరాధార ఆరోపణలతో పరువుకు భంగం

మంత్రి కొండా సురేఖపై కేసులో నాగార్జున వాంగ్మూలం

సుప్రియ వాంగ్మూలాన్నీ నమోదు చేసిన నాంపల్లి కోర్టు

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): మంత్రి కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో సినీనటుడు అక్కినేని నాగార్జున, ఆయన భార్య అమల, కుమారుడు నాగచైతన్య, కోడలు యార్లగడ్డ సుప్రియ మంగళవారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. అనంతరం నాగార్జున, సుప్రియ వాంగ్మూలాలను కోర్టు నమోదు చేసింది. రెండో సాక్షిగా ఉన్న వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని ఈ నెల 10న నమోదు చేయనున్నట్టు కోర్టు ప్రకటించింది. తెలుగు సినిమా పరిశ్రమలో ఎంతో పేరు ప్రతిష్ఠలున్న వ్యక్తిగా భారతీయ సినిమా రంగంలో తనకు సమున్నత స్థానం ఉన్నదని నాగార్జున కోర్టుకు తెలిపారు. దాదాపు 4 దశాబ్దాల నుంచి సినీ రంగంలో నటుడిగా, నిర్మాతగా, › 2వ పేజీలో





72198 21111 | BAJAJ SECURE - AMC • ROAD SIDE ASSISTANCE | pine labs PAY LATER | HDFC BANK

*నియమాలు మరియు నిబంధనలు వర్తిస్తాయి. *ఎంపికచేయబడిన రకాలకు మాత్రమే ఆఫర్. నవంబర్ 7, 2024 వరకు ఆఫర్ వర్తిస్తుంది. ఎలాంటి ముందు సూచన లేకుండానే ఏదైనా లేదా అన్ని ఆఫర్స్‌ని విరమించుకునే హక్కు బజాజ్ ఆటోకి ఉంటుంది. *మోడల్ పైన ఆధారపడి ₹5,000/-* క్యాష్‌బ్యాక్‌తో పాటు ఆదా చేసుకోండి ₹10000/- వరకు ఆదాచేసుకోండి మరియు హెచ్‌డిఎఫ్‌సి కార్డ్‌తో ₹5,000/-* క్యాష్‌బ్యాక్. స్టంట్స్‌ని సాధారణ జనం లేదా జనం లేని రోడ్ల పైన, నియంత్రణగల మరియు కట్టుదిట్టమైన వాతావరణంలో నిపుణుల పర్యావేక్షణలో, నిపుణుల ద్వారా కొనసాగించడం జరిగింది. ఈ స్టంట్స్‌ని కాపి చేసే ప్రయత్నం చేయకండి మరియు ఎల్లప్పుడు ట్రాఫిక్ మరియు భద్రత నియమాలు పాటించండి. ప్రత్యేకమైన మోడల్స్ మరియు ప్రత్యేక రాష్ట్రాలలో ఏఎమ్‌సి అందుబాటులో ఉంటుంది. రోడ్‌సైడ్ సహకారాన్ని అందిస్తున్నవారు మూడో వ్యక్తులు మరియు వారి నియమాలు మరియు నిబంధనల ప్రకారం ఉంటుంది. క్యాష్‌బ్యాక్ ఆఫర్ అక్టోబర్ 15 వరకు పైన్ లాబ్స్ మషీన్స్ ద్వారా హెచ్‌డిఎఫ్‌సి క్రెడిట్ కార్డ్స్‌తో కొనసాగించిన ఈఎమ్ఐ లావాదేవీలకు అందుబాటులో ఉంటుంది. ఈ -కామర్స్ ప్లాట్‌ఫారమ్స్ ఆఫర్స్ వారి నియమాలు మరియు నిబంధనలకు లోబడి ఉంటాయి.

**Authorised Dealers For Bajaj Auto Ltd.:** Amberpet SRI VINAYAKA BAJAJ 9133425299, Bahadurpura SRI VINAYAKA BAJAJ 9393745666 • Begumpet SRI VINAYAKA BAJAJ 9390459666 • Chandanagar VARUN BAJAJ 8297544420 • Dilsukhnagar SRI VINAYAKA BAJAJ 9391770116 • ECIL SELECT AUTOMOBILES 8008104461 • NAMPALLY SRI VINAYAKA BAJAJ 9642488833 • Erragadda MGB BAJAJ 8978865666• Habsiguda SELECT BAJAJ 8008104400 • Hydernagar JNTU SELECT AUTOMOBILES 9154292284 • Kachiguda SRI VINAYAKA BAJAJ 9030030280 • Suchitra VVC Motorcycle 8143690900, 8143690900 • Kondapur VARUN BAJAJ 8297544408 • Kukatpally Y Jun SELECT AUTOMOBILES 9154292288 • LB Nagar SRI VINAYAKA BAJAJ 9948222455 • RC Puram VARUN BAJAJ 8297544405 • RP Road DECCAN BAJAJ 9948884427 • Tirumalgiri SELECT AUTOMOBILES 8008104466 • Tolichowki ABHINANDAN BAJAJ 8008803761 • Uppal SELECT BAJAJ 8008100966 Vidyanagar SRI VINAYAKA BAJAJ 9393836388, Malkajgiri SELECT BAJAJ 8008104445, Anandbagh SELECT BAJAJ 9154802444, Jagadgirigutta SRI VINAYAKA BAJAJ 9154292300, Pragathinagar SELECT BAJAJ 9154292288, Miyapur Bachupally SELECT BAJAJ 8341124434. **Authorised Service Centre:** ALWAL 9441799486, AMBERPET 9133425299,, ATTAPUR 8008803765, BALAPUR 9949256471, BALANAGAR 9246115566, BN REDDY COLONY 9989652503, BODDUPAL 8008104449, CHANDRAYANGUTTA 9885647692, Chegunta 9440104103, Dubbak 9885392866, DMRL'X'ROAD 9849300124, GAJWEL 9848347349, GHATKESAR 7032141444,HAYATH NAGAR 9010115299, IBRAHIMPATNAM 9912299916, IDPL COLONY 9246260803, Isnapur 6303910598, Keesara 9948260156, LUNGER HOUSE 9885562687, MADHAPUR 9581291777, MALAKPET 9000228558, MALKAJGIRI 8008104445, MEDAK 9292602222, MEDCHAL 9440442588, MEERPET 9949523333, METTUGUDA 9000049373, MOOSAPET 9989192111, MUSHEERABAD 9160599998 , NAGARAM 6301212199, Narayankhed 9000110040, NARSAPUR 9440033366, , PARIGI 8297544414,*RAMAYAMPET 9848444434, Rampally 9912228337, SADASIVPET 9701432786, SAINIKPURI 9652040129 , SANGAREDDY 8297544409, SHAMSHABAD 9100793093 , SHANKARPALLY 9949022233, Shapur 9246260802, SIDDIPET 9133309650 , Somajiguda 9848295965, SURARAM 9848295965, TANDUR 8297544419, TEMPLE ALWAL 9000055318, THUMKUNTA 9985731111, VIKARABAD 8297544413, Yousufguda 9949949112, ZAHEERABAD 9390114860, KARMANGHAT 9908886782, Manikonda ABHINANDAN BAJAJ 9100988102, Toopran VVC Motorcycle 9154311773 • Gandimaissamma VVC Motorcycle 9154311772, Nallagandla Varun Motors 9581429111, JOGIPET, SRI SAI SAGHAMESWARA MOTORS 967620406